
# కొత్త మంచం




కె.కె.రఘునందన

"రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా! మరి మీ మగ మారాజులు అనుకోవాలేగానీ సాధ్యంకానిది ఉంటుందంటే నేన్నమ్మను" అంటె స్వరూప భర్త సాకేత్‌తో.

అప్పుడామె మల్లెగండ కడుతున్నది. ఆ సౌరభం నలువైపులా వెదజల్లుతున్నది. స్వరూపకి పూల పిచ్చి మహా ఎక్కువ.

"అంటే మీ ఉద్దేశ్యంలో అవకాశం వస్తే మగాళ్ళు బరితెగిస్తారనా?" దగ్గరగా చేరి కాస్త చిరుకోపం ప్రకటిస్తు అన్నాడు సాకేత్.

"అలా అనికాదు. మీకు మాకంటే స్వతంత్రించే అవకాశం ఉంది"

"అది మీ అపోహ. పెళ్ళయ్యాక మా పరిస్థితి మరీ దారుణం. మాకూ ఓ హోదా, పరువు.. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నీడలా వెంటాడుతుంటుంది.." అన్నాడు తమ మేలిమి బంగారం అన్నట్లుగా.

"ఈ నీతిసూత్రాలు ప్రతి మగాడు వల్లించేవే. సమయం వస్తే చాలు లొట్టలేసుకుని పైట వెనుక పరిగెడతారు" అంది మూతి త్రిప్పుతూ స్వరూప.

"మీ ఆడాళ్లందరికీ అనుమానం సొంతం కాబోలు. ఇదిగో నువ్వా పూల దండ తురుముకోవడానికి చేతులెత్తినప్పుడు 'భంగిమ' చూడాలీ... నా సామిరంగా..." అని గభాలున దుమకబోయాడు సాకేత్.

"తేరగా దొరికింది పెళ్లాం ఒక్కతే.నని మీ భావం. ఈ పెళ్ళానికీ మూడ్స్ ఉంటాయని తెలుసుకోరు మీరు" బుంగమూతి పెట్టింది స్వరూప.

"నీ మూడ్స్ కోసం నేనేం చేసేది ప్రియా?...నీ ఎర్రటి పెదాలు గాటు పెట్టి మరింత ఎర్రగా వేయనా?...సింహమధ్యమంటి నీ నడుంపై నా వేళ్లతో నొక్కులు నొక్కనా..."

"మీరేం వేయనక్కర్లేదు... నన్ను రెచ్చగొట్టి ఆ కుక్కి మంచం మీద కుదేసి కోరిక తీర్చుకోవడానికి.." నిష్టూరాలాడింది.

"ఇద్దరం ఓ పట్టుపడితే కుక్కిని సాపు చేయొచ్చు. 'పట్టె' పని పడదామా?" అన్నాడు సాకేత్.

"వాల్పొలు..మరి ఆ మంచం ఎంత నేసినా మరలా కుక్కి మంచమే అవుతుంది" ఉస్సూరంది స్వరూప.

అలాగన్నప్పుడు ఆమెలో చిత్రమైన సౌందర్యం కదలాడింది.

నిజానికి స్వరూపది అందమంటే మామూలు అందం కాదు. నగలు నాణ్యాలు లేకపోయినా, పట్టుచీరలు కట్టకున్నా, కాస్మెటిక్స్ వాడకపోయినా సరే దేవుడిచ్చిన అనలుసిసలు పరువాలు ఆమెకు పెట్టని ఆభరణాలు.

అవి చూసే పిచ్చెత్తిపోతుంటాడు సాకేత్.

సరదాగా గిల్లికజ్జాలు పెట్టుకుంటాడు. ఉడికిస్తాడు. పొగుడ్తాడు. రకరకాల స్పర్శలతో మురిపిస్తాడు. రెచ్చగొడతాడు. కోపమొచ్చి కళ్లతో హుంకరిస్తే ఆ కళ్లల్లోకి చిలిపి చూపులతో గుచ్చుతాడు.

వీటన్నింటికీ ఏదో క్షణంలో సుతిమెత్తని మనస్సు గల స్వరూప వెన్నలా కరిగిపోతుంది. కరిగిన ఆమెని అలాగే రెండు చేతులతో ఎత్తుకునో, భుజంపై చేయి వేసి నడిపించో.. వెనకమాలే వచ్చి కౌగలిలో బిగించో మెల్లగా మంచం మీదకు నడిపిస్తాడు. అంతే ఆమె ఒళ్ళు హూనం అయిపోతుంది. దానికి కారణం ఆ భార్యాభర్తల శృంగారవేదిక 'పట్టె మంచం'. అది స్వరూప పెళ్ళి సారెతో తెచ్చుకున్నది. దానిమీదే ఇద్దరు ముత్యాల్లాంటి బిడ్డలకి జన్మనిచ్చింది.

అయితే కోపతాపాలు ఎక్కువైనప్పుడు "సారెతో డబుల్ కాట్ తెచ్చుకోలేకపోయావా" అనేవాడు

సాకేత్. అలా అన్నా సరే అత్తమామల ఆర్థిక పరిస్థితి తెలీనివాడు కాదు సాకేత్. స్వరూప పేదింటిదైనా ఆమె మంచితనం, ఆకట్టుకునే అందం అతన్ని వివాహవేదిక మీదకు నడిపించాయి.

అది మొదలు సంసారంలో అందమైన అంచులే చవిచూశారు వాళ్ళు.

భర్తలో భావాలను అంచనా వేస్తూ, మరలా ఈ లోకంలో పడిన స్వరూప- "నన్ను ఐస్ వేసి మీ బల ప్రాటం తీర్చుకుందామనా స్వామీ" అంది చేత్తో తోసేస్తూ.

భార్య చక్రాల్లాంటి కళ్లల్లోకి ఆపేక్షగా చూస్తూ "ప్లీజ్" అన్నాడు.

అయినా ఆమెలో చలనం లేదాయె.

వెంటనే వారసున్న పట్టిమంచం వాల్చి..."చూడు! దీని మధ్య ఎంత గొయ్యిలా ఉందో. దీని మీదయినా కనికరం లేదా. దీన్ని బిగదీసి నేసే మనం హాయిగా పడుకోగలం. అంటే ఈ గుమస్తాగాడు ఆఫ్టాల్ ఓ డబుల్‌కాట్ కొనలేని అసమర్థుడు అని నువ్వు నన్ను ఎద్దేవా చేస్తున్నట్లేగా.. పోనీలే భర్తల్లో తప్పులెంచడానికే మీ భార్యలున్నారు.." అని మంచం దండెమీద కూలబడ్డాడు సాకేత్.

"అహహా...అప్పుడే శ్రీవారిలో చిరు అలకలా...కానీండి ఏం చేస్తాం. మగమహారాజు బిరుదాంకితులు.." దిగువున కూచుంటూ అన్నది స్వరూప.

మంచం వాల్చాడు.

"ముందు నిలువు పట్టి విప్పుదాం." అంది స్వరూప.

"ముడి నీ వైపు కోడుకే ఉంది...కానీయ్" అన్నాడు ఎదురు వైపు కూర్చున్న సాకేత్.

"అబ్బ.. ఈ బ్రహ్మముడి విడ్డ లేదండీ. వారం క్రితం మీరు వేసిందే" నేరం నెడుతూ అంది.

"ఎవరు వేసినా విప్పడంలో నేర్పుండాలి" తప్పు ఒప్పుకోడుగా

ఆమె మోమున ముచ్చెమటలు. ఆ ముడి విప్పుతున్న సమయంలో పయ్యెద పద్ధతి మారింది. అది గ్రహించి సాకేత్ ఆమె వైపు వెళ్ళాడు.

తరిణి పట్టిన మంచం కోళ్ళు నూనె రాసి నట్టు మెరుస్తున్నాయి.

"ఆ చిక్కుముడి ఎక్కడుంది భామా!" అని వెనకమాలే భార్య భుజాల మీదుగా చేతులు వేసి కోడ దిగువకు వే[illegible] ఎంచాడు.

"ఏయ్! మీ వేళ్ళు ఇటుకాదు.. డైరెక్షన్ అటు మార్చండి.."

"కానీ రివర్స్‌గేర్‌లో నడుస్తున్నాయే.."

"తిక్కగా నడిపితే అంతా రివర్సే.."

"అబ్బ ముడి విడిపోతున్నదే ఎంచక్కా!"

"సంపేస్తాను. మీరు విప్పాల్సింది పట్టిముడిని. లేవండి ముందు.." కసిరింది నడుం మీద పాకిన భర్త చేతిని విదిలిస్తూ.

"నేను విప్పింది ఈ ముద్దుల పట్టియ ముడినే. అద్దె తేనే అంచనా మీద కటిక చీకట్లోనైనా విప్పేయగలను."

"అభ్యాసం కూసువిద్యన్నారు. ఈ మంచం మిషతో నన్ను లొంగదీసుకుంటున్నారు ఏయ్..."

సాకేత్ దూకుడుని ఆపలేకపోయింది.

శ్రీమతి నఖశిఖపర్యంత సౌందర్యం చవి చూడాలన్న కాంక్ష ఎప్పటికీ కొత్తే. అదే అతని నవనాడులను అసంకల్పితంగా ప్రేరేపిస్తుంది. ఆ ప్రేరేపణ ముద్దులు..కౌగిళ్ళు...చిలిపి స్పర్శలుగా రూపాంతరం చెందుతాయి.

స్వరూప, సాకేత్‌లకు అది మామూలే.

అయాచితంగా సంక్రమించిన ఆస్తులుగాని, అవినీతితో ఆర్జించిన సంపాదనగాని వారికి లేదు. జీతమొస్తేనే కడుపునిండుతుంది.

అయితే ఆ మధ్యతరగతి జీవితాల్లో వారికి పరిపూర్ణమైన తృప్తి, నిండైన శాంతిని కలిగించేది శృంగారవర్షమే నొక్కివక్కాణించవచ్చు.

చివరిగా ముద్దుల్లో ముంచెత్తి వదిలాడు సాకేత్. లేచి బట్టలు సర్దుకుంది స్వరూప.

వీళ్ల రాచకార్యాన్ని కనులారా గాంచినట్లుగా అంతలేసి వెడల్పాటి కళ్లతో పట్టిమంచం...

అప్పుడు స్థిరంగా కూర్చుని మంచం బిగించారు.

"ఏయ్! స్వరూ! ఈ రాత్రికి రెడీ..?"

"చాల్లెండి



సంబడం...పిల్లలు ఊరెళ్లడంతో మరీ రెచ్చిపోతున్నారు.." అంది విసవిసా వంటింట్లోకి నడుస్తూ.

చిలిపిగా నవ్వుకుంటూ బయటకెళ్లాడు సాకేత్.

☆ ☆ ☆

"సాకేత్ గారూ! మీరీ సాయం ఎలాగైనా చేయక తప్పదు.." చేతులు పట్టుకుని అర్థించాడు దశరథ్.

"ఓస్! ఈమాత్రం దానికి అంతలా అడగాలా! మీరు నాకు చేసిన సహాయాల్లో ఇదేపాటి..." అని బదులిచ్చాడు సాకేత్.

"సరే! ఈ సాయంత్రానికల్లా పట్టుకువస్తాను.."

"మీరొక్కరే కాదు మీ శ్రీమతిగారితో కలిసి రావాలి"

"అలాగే.. వస్తా.." అని వెళ్ళిపోయాడు.

అప్పటికే కూరల బజారు నుండి వచ్చి ఉన్న స్వరూప ఈ సంభాషణంతా విన్నది.

"ఎవరికండీ గౌరవ మర్యాదలతో సహాయ సహకారాలు అందిస్తామంటున్నారు?" అంది లోపలికి వస్తూ.

"ఆయన దశరథ్‌గారని మా సెక్షన్ హెడ్. ఆయన కొత్తగా ఇల్లు కడుతున్నారు. అంతదాకా ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారట. వాళ్ళు ఉంటున్న ఆ చిన్న ఇంట్లో డబుల్‌కాట్‌కి అస్సలు జాగాలేదట. ఓ వారం రోజులపాటు మనింట్లో పెడితే చాలు..ఇల్లు పూర్తికాగానే పట్టుకుపోతామన్నారు." వివరించాడు.

"అస్సలు మనింట్లో మాత్రం జాగా ఎక్కడుందండీ" అంది రుసరుసలాడుతూ.

"ఉన్నా లేకున్నా తప్పదు. ఆయన లోగడ నాకెంతో హెల్ప్ చేశారు. మాట కొట్టేయలేం కదా! ఎంత వారం రోజుల్లో పట్టుకుపోతారు.." అని బోధపరిచాడు సాకేత్.

సాయంత్రం అరవుతుండగా ఫ్లాట్ రిక్షామీద డబుల్‌కాట్ వేసుకుని వచ్చాడు

## నా నైజం

'సినిమా ఇండస్ట్రీలోకొచ్చాక కొన్ని విషయాల్ని ఒక చెవితో విని, రెండో చెవితో వదిలేయాలి. హీరోయిన్‌కి ఎన్నో అడ్డంకులు వస్తుంటాయి. వాటిని అధిగమించే మార్గాల్ని ఎవరికివారే అన్వేషించుకోవాలి' అంటోంది సెక్సీ బాంబ్ బిపాషాబసు. బాయ్‌ఫ్రెండ్ డినోమోరియాతో కలిసి తిరగడం నీ కెరీర్‌కి ఇబ్బందిగా లేదా అంటే ఇదంతా చెప్పుకొచ్చింది. అంతేకాదు తన కెరీర్ గురించి తనకి తెలుసంటున్న బిపాషా తనపై వచ్చే విమర్శల్ని పట్టించుకోకుండా పాజిటివ్‌గా ఆలోచించి ముందుకు సాగడం తన నైజం అంటోంది. 'సినిమా ఇండస్ట్రీలోకి ప్రవేశించాక ప్రైవేట్ లైఫ్ అంతా జోక్' అని చెబుతోంది.

దశరథ్ తన శ్రీమతి జయ హలతో కలిసి. మెల్లగా దింపి లోనికి తీసుకెళ్లారు.

"సాకేత్! మీకు ఇబ్బంది ిగిస్తున్నందుకు క్షమిం చండి." అన్నాడు దశరథ్.

వారిరువురినీ కూచోబెట్టి కాఫీలు చెప్పడానికి లోపలికి వెళ్ళాడు సాకేత్.

అయిదు నిముషాల్లో కా. లతో వచ్చిన స్వరూప కుర్చీలో ఉన్న జయమాలను హసి నిశ్చేష్టురాలైంది.

"జయా! నువ్వా!...ఏమి లా... ఇక్కడ అనుకో కుండా..." అంది ఎంతో ఆన దంగా.

"స్వరూ! నువ్వా... ఏమ సీ నేను చెబుతుంటానే నా క్లోజ్‌ఫ్రెండ్ స్వరూప అని.. దే." అంది లేచి మిత్రురాలి దగ్గరికి వెళ్ళి చేతులు ప కుని.

"మనందరి కలయిక వి తగా జరిగిందే." అని నవ్వి తనూ కూర్చున్నాడ సాకేత్.

తరువాత పిచ్చాపాటీ సర గా సాగింది.

"మిమ్మల్ని చాలా చికాక పెట్టాం. సాధ్యమైనంత త్వరగా తీసుకెళ్ళి తాం. అంతవరకూ ఈ చిన్ని హెల్ప్." ్ కం పట్టుకుంది జయ.పది నిముషాల తర్వా దశరథ్, జయ మాల వెళ్ళిపోయారు.

సాకేత్ సన్నగా హమ్ చే కుంటూ బజారుకెళ్ళాడు.

☆ ☆ ☆

నీటి గాలులతో నిండి యిన వాతావరణం...మండుటెండలతో ఎ గిపోయిన ప్రజలకి వానరాక మహదానందా న్నిస్తున్నది.

సాకేత్ ఇంటికి ఎలా చేర దో తెలీదు.

ఎదురొచ్చిన భార్య స్వ రూపను చూసి హమ్మింగ్ మొదలెట్టాడు.

"ఈరోజు మంచిరోజ . మధురమైనది...మరపురానిది..." అని.

"మీ ఆకస్మిక ఉత్సాహాని అర్థమేమిటి?" అంది స్వరూప.

"ఆ పాటలోనే భావమ న్నది. అమ్మాయ్ గారూ!"

"ఓహో! అర్థమైపోయిం. శ్రీవారూ.."

"మరింకనేం? చాలాకా ం నుండీ నీక్కావలసింది ఈ డబుల్‌కాట్‌గా వరంలా దేవుడే పంపాడు" ఆనందంగా చెప్పా డు.

"ష్! తప్పు పరాయి వ వు తాకరాదు" ముక్కున వేలుంచుకున్నది స్వ రూప.

"ఈ రాత్రికి 'ట్రైల్‌రన్'... ఇంతకాలం పట్టిమంచం రుచి మాత్రమే ఎ న ఈ ముద్దుల పట్టియకు క్రొంగొత్త రుచి.."

"పరాయివాళ్లది అనుభ ంచాలన్న కక్కుర్తిగుణం ఏల? కొత్తది కొనుక్కోవచ్చుగా." అని అక్కడే స్టూలుమీద కూచుం పోయింది.

"చూశావా! పాతదే ఏ యినా నగిషీతో ప త ఎంత అందంగా ఉందో. ఇంకా నీకు మోజు ష ట్టలేదా? ప్లీజ్..." బ్రతిమిలాడాడు.

ఇదివరలో సాకేత్ డబుల్‌కాట్ కొంటానని ఫర్ని చ ర్ షాపులంట త్రిప్పి నానా హంగామా చేశాడు తప్ప బే రం కుదరనివ్వలేదు.

తదాదిగా ఈనాటిదాకా ఏకైక పట్టిమంచంతోనే క స్తీపట్లు పడ్తున్నారు.

మరలా ఈరోజు కళ్ల ఎదుట కనిపించగ నే డబుల్‌కాట్ కొనుక్కోలేకపోయామే అన్న బ ధ మెలిదిరిగింది స్వరూపలో. అందుకే ఉ దాశీనంగా ఉండిపోయిందామె.

కానీ సాకేత్ మాత్రం తొందరపెడుతూనే ఉ న్నాడు. అసలే వాతావరణం ఒకటి రెచ్చగొడుతున్నది.



☆ ☆ ☆

భర్త బలవంతంతో స్వరూప 'డబుల్‌కాట్'పైకి చేరక తప్పిందికాదు.

ఇద్దరి బరువుకు ఒక్కసారి కిర్రుమంది.

"మీ ప్రతాపమంతా చూపిస్తే... ఒకవేళ ఏమైనా అయితే...ప్లీజ్ వద్దండీ! నేను దిగిపోతా..." కంగారుగా అంది స్వరూప.

అయినా సాకేత్ విడిచిపెట్టలేదు.

"ఆహా! ఉయ్యాల..జంపాల అంటే ఇదే కాబోలు" అర్ధనిమీలితంగా చూస్తూ సంతోషంగా అన్నాడు సాకేత్.

అధరాల ఒంపుల్లో కెంపులు నొర్లుకున్నాడు. శంఖమంటి మెడ మాటున మోహానికి విడిదిచేశాడు.శృతిమించిన శృంగారానికి ఫలితం ధడ్‌మన్న చప్పుడు.

"కొంపు మునిగిందండీ. మంచం పని గోవిందా!" స్వరూప నెమ్మదిగా లేచి చూసింది.

ఒక్కసారి గుండెలదిరాయి ఇద్దరికీ.

"చెబుతున్నానా! మీ ప్రయోగాలకిది వేదిక కాదని. మన పరువు పోయిందండీ. మనమీద నమ్మకంతో దాచారు. ఏమని చెప్పాలి...ఛఛ.." భర్తపై విరుచుకుపడింది స్వరూప.

బిక్కచచ్చిపోయాడు సాకేత్.

రెక్కలు తెగిన జటాయువులా మంచం.

తెల్లారేదాకా ఏం చేయాలో తోచనిస్థితిలో కొట్టుమిట్టాడారు.

"ఇంకా మీనమేషాలు లెక్క పెడతారేం. ఎవరైనా

## కొత్త జీవితం

జీవితంలో కొత్త వెలుగుల కోసం ఎదురుచూస్తున్న పూజాభాత్రా ఆ దిశగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా ఇంటర్నేషనల్ మోడలింగ్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకుంది పూజా. చాలా కొద్ది మందికీ మాత్రమే లభించే ఈ అవకాశం తనకి రావడంతో ఆమె ఉక్కిరిబిక్కిరవుతోంది. మొన్నామధ్యే షూటింగ్ పూర్తిచేసుకున్న 'తాజ్‌మహల్' చిత్రం త్వరలో విడుదలకి సిద్ధంకానుండడంతో అటు సినిమా గురించి ఆలోచిస్తూనే మోడలింగ్ మంత్రాలు పఠిస్తోంది భామ. మోడలింగ్‌లో ఇప్పు డొస్తున్న మార్పుల్ని ఆమె ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉంది. ఈ రంగంలో ఇంకా ముమ్ముందుకు దూసుకుపోవాలని ఉందంటోంది పూజా. బెస్టాఫ్‌లక్!

కార్పెంటర్‌ని తీసుకురండి..” రుసరుసలాడింది స్వరూప.వీధిలోకి వెళ్ళి తనతోపాటు ఓ కార్పెంటర్‌ని తీసుకువచ్చి చూపించాడు.

వాడు మంచాన్ని నఖశిఖపర్యంతం పరీక్షించి పట్టెలు అడ్డంగా విరిగిపోయాయని కొత్తవి వేయాలని చెప్పాడు. అంచనాగా ఖర్చు వివరాలు, తయారవడానికి పట్టే సమయం చెప్పాడు.

అతన్ని పంపేసి దీర్ఘాలోచనతో పడ్డారు భార్యాభర్తలు.“ఒకవేళ బాగు చేయించినా తెలిసిపోతుంది. అందువల్ల జరిగిన విషయం చెప్పేసి కొత్తది కొనేసి ఇచ్చేయడమే!” కచ్చితంగా చెప్పేసింది స్వరూప.

“ఇప్పుడంత డబ్బు..” మొహం ముడిచాడు సాకేత్.“అప్పుచేసైనా కొనేయాల్సిందే. లేకపోతే మన పరువు!” కోపంగా చూసింది.

“అసలే నెలాఖరు. ఎవరిస్తారింత హఠాత్తుగా” అని భర్త ఇంకా నసుగుతుండగానే స్వరూప గబగబా లోనికి వెళ్ళి దేవుడి దగ్గరున్న హుండీని తీసుకువచ్చి పగలగొట్టింది.

చిల్లర, నోట్లు మొత్తం నేలమీద పడ్డాయి.

“ఇవి పిల్లల డబ్బులు. మన పరువు నిలబడాలంటే తప్పదు. పదండి...” అని లెక్కబెట్టిన డబ్బులు పర్సులో పెట్టింది.

వెంటనే మరో ఆలోచన చేయకుండా ఆలుమగలిద్దరూ ఫర్నిచర్ షాపుకి వెళ్ళారు. తమ దగ్గరున్న నగదుకి తగ్గట్లుగా మంచి డబుల్‌కాట్ కొని ఇంటికి తీసుకుని వెళ్ళారు.

☆ ☆ ☆

“ఏమండీ...వాళ్ళొస్తున్నారండీ. అదిగో వెనకాలే రిక్షా కూడా వేసుకుని వస్తున్నారు. నా గుండెల్లో గాభరాగా ఉంది. భగవాన్ ఏమిటీ పరీక్ష” కలవరపాటుగా అంది స్వరూప.

“ఏమో నాకు తెలీదు. నువ్వే మేనేజ్ చేయాలి” కంగారుగా అన్నాడు సాకేత్.

“చేసిన ఘనకార్యం తమరిదీను. నెట్టుకురావాల్సింది నేనూను..” ఈసడించుకుంది.

దశరథ్, జయమాల లోపలికి వస్తూనే నవ్వుతూ పలకరించారు.“అరె, ఏమిటలా ఉన్నారు డల్‌గా. ఓహో అర్థమైపోయింది. సారీ సాకేత్ మా మంచం పట్టుకెళ్ళడం ఓ నాల్రోజులు లేటయిపోయింది” అన్నాడు దశరథ్, సాకేత్‌తో.“చూడండి.. ఆ మూల ఏముందో..” అంది జయమాల ఓ మూలకు చూపిస్తూ.“భలే! కొత్త మంచం ఆహా! అదీ సంగతి. మా మంచం చూడగానే మీరూ ఇన్‌స్పైర్ అయి కొనేశారన్నమాట. చాలా బాగుంది సెలక్షన్” దగ్గరగా వెళ్ళి పరిశీలిస్తూ అన్నాడు దశరథ్.

“మీకు నచ్చడం మాకెంతో తృప్తిగా ఉంది సార్!” కొద్దిగా తేరుకుని అన్నాడు సాకేత్.

“కొనుక్కున్నది మీరు. అనుభవించాల్సింది మీరు. మీకు నచ్చడమే కావాలి” దశరథ్ తృప్తిగా అన్నాడు.“చూశారా! మీకంటే వాళ్ళే నయం. కొత్త మంచం కొనేశారు. ఎప్పటికప్పుడు మీరు వాయిదాలు వేస్తూనే ఉన్నారు. ఆ పాత మంచంతోనే కాలక్షేపం...హు!” మూతిముడిచింది జయమాల.

“అయినా యోగం రావద్దోయ్. అది వస్తే ఎవరాపగలరు?” అన్నాడు దశరథ్ నవ్వుతూ.“మన మాట అటుంచి, మన పాత మంచం తీస్తేనేగానీ వాళ్ల కొత్త మంచానికి మోక్షం లేదు. రిక్షావాడిని పిలవండి” అంది జయమాల.ఆ మాట వింటూనే బయట నుండి రిక్షావాడు లోపలికి వచ్చేశాడు.



దశరథ్, జయమాల మంచం దగ్గరికి వడిచారు.రిక్షావాడు మంచం లాగడానికి వెళ్ళి “సార్. విరిగిపోయింది. మొత్తం విప్పితేగానీ పట్టుకెళ్ళలేం” అన్నాడు.“ఆఁ.. విరిగిపోయిందా! కొంప మునిగిపోయింది” నోరు నొక్కుకున్నాడు దశరథ్.

“ఆఁ.. విరిగిపోయిందా. మంచి పనయింది...” అని నవ్వసాగింది జయమాల.

స్వరూప వారి సంభాషణ మధ్యలో కల్పించుకుని..“జయా నీతో ఒక్క విషయం” అని పక్కకు తీసుకువెళ్లింది.ఆసరికే సాకేత్ లోనికి జారుకున్నాడు.

స్వరూప చెప్పిన విషయానికి ఆనందంగా నవ్వుతూ “థాంక్స్ స్వరూ! నా నెత్తిన పూలవాన కురిపించావు. చూడు మా ఆయన ధుమధుమలాడినా మీరేం పట్టించుకోకండి..” అంది.

“నీ మాటలు నాకేం అర్థంకావడం లేదే! అయినా మేం చేసిన తప్పుకి మీరు నష్టపోవడం ఏం బాగుంటుంది. ఇలా జరిగిందనే మీ కోసం కొత్త మంచం కొన్నాం. అది పట్టుకెళ్లండి ప్లీజ్” అర్థించింది.

“అసలు విషయం నీకు అర్థం కాలేదు” అని చెవిలో చెప్పింది జయ.

స్వరూపకి అంత సీరియస్‌లోనూ నవ్వొచ్చింది.

దశరథ్ ఇంకా అదే భంగిమలో ఉన్నాడు.

“మీరు మొహం మార్చకపోతే వాళ్ళు బాధపడ్తారు. నిజానికిలా జరిగిందనే కొత్త మంచం కొన్నారుట మనకోసం. కానీ పుచ్చుకోవడం భావ్యంగా ఉంటుందా? చెప్పండి” అని విప్పిన మంచం రిక్షామీదకి నడిపించింది.

“అమ్మా! సాకేత్ ఏడీ! చెప్పమ్మా వెళ్ళొస్తాం” దశరథ్ మామూలుగా చెప్పేసి వెళ్ళిపోయాడు.

“స్వరూ! మెనీ మెనీ థ్యాంక్స్. మా వారిప్పుడు నాకు దొరికిపోయారు. జరిగిందానివల్ల మాకూ, మీకూ కూడా మంచే జరిగింది. వస్తా. ఈ రాత్రి శివరాత్రే మీకు” అని భుజం తట్టి వెళ్ళిపోయింది.

లోపలి నుండి వచ్చిన సాకేత్ “మీ సంభాషణ ఒక్క పిసరు అర్థంకాలేదు” అన్నాడు.

“మీరు తప్పించుకున్నా నాకు తప్పదుగా. చాలా కాలమై కొత్త మంచం కొనమని భర్తను పోరుతోందిట జయమాల. ఆయనగారేమో ఈ పాతమంచం విరిగినదాకా కొత్త మంచం ఊసెత్తవద్దని అన్నార్ట. అదేదో కాస్త మీ లీలలకి విరిగి ముక్కలైంది. జరిగింది తన మంచికేనని పొంగిపోతోంది” అంది వివరంగా చెబుతూ.

“జరిగింది మన మంచికి కూడా. ఈ సంఘటనే జరక్కపోతే ఇంత త్వరగా మనం కొత్త మంచం కొనగలిగేవాళ్లమా” అన్నాడు.

☆

## దటీజ్ ప్రియాంకా!

జనాన్ని ఆకట్టుకోవాలంటే భిన్నమైన వస్త్రధారణ అవసరం. అలా అని ఆధునిక ఫ్యాషన్ దుస్తులే కావాలనుకుంటే తప్పులో కాలేసినట్టే. విదేశాల్లో అయితే కొంతమంది చీరలతో ప్రత్యక్షమవుతారు. ప్రియాంకాచోప్రా మాత్రం హేమాహేమీలు పాల్గొన్న ఆ ఫంక్షన్‌లో చక్కగా చీరకట్టుకుని వచ్చి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. కోట్లాదిరూపాయల అప్పుల్లో కూరుకుపోయి ఇప్పుడే బయటికొచ్చిన అమితాబ్ తన బర్త్‌డే ఫంక్షన్‌కి చిత్రప్రముఖులందర్నీ పిలిచారు. పక్కా భారతీయ మహిళగా చీరతో ప్రత్యక్షమైన ప్రియాంకా అందర్నీ తన అందంతో కట్టిపడేసిందిట.